# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 136 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 06 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 136 06-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




చిన్నారుల కలల సాకారానికి
అండగా నిలుస్తాం: మంత్రి లోకేష్

2 లో..

# నిఫా వైరస్ కలకలం..



**టీనేజ్ అమ్మాయి మృతి**
**కేరళలో మళ్లీ విజృంభించిన నిఫా వైరస్**
**మలప్పురంలో 18 ఏళ్ల యువతి మృతి**
**మృతురాలికి చికిత్స అందించిన**
**43 మంది వైద్య సిబ్బందికి క్వారంటైన్**

కేరళలో ప్రాణాంతక నిఫా వైరస్ మళ్లీ కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఓ యువతి మృతి చెందింది. మరొకరు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కీలక జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, మలప్పురం జిల్లాకు చెందిన 18 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని నిఫా బారిన పడి జులై 1న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందింది. తీవ్రమైన జ్వరం, వాంతులతో బాధపడుతున్న ఆమెను కొట్టక్కల్‌లోని ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో, పాలక్కాడ్‌కు చెందిన 39 ఏళ్ల మహిళ కూడా ఇదే వైరస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. వీరిద్దరి నమూనాలను పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, నిఫా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈ పరిణామంతో కేరళ ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగింది. ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్.. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో హైఅలర్ట్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముందుజాగ్రత్త చర్యగా, మరణించిన యువతికి చికిత్స అందించిన 43 మంది ఆరోగ్య సిబ్బందిని క్వారంటైన్‌లో ఉంచారు. నిఫా అనేది జంతువుల నుంచి, ముఖ్యంగా గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఇది సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులతో పాటు మెదడువాపు (ఎన్‌సెఫలైటిస్) లేదా తీవ్ర శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది. దీనికి నిర్దిష్టమైన చికిత్స లేకపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటిగా పరిగణిస్తోంది.

## ఆసుపత్రి నుంచి
# మాజీ సీఎం కేసీఆర్ డిశ్చార్జ్

**అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్న మాజీ సీఎం కేసీఆర్**
**సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి శనివారం డిశ్చార్జ్**
**ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన వైద్యులు**
**చక్కెర, సోడియం స్థాయిలు అదుపులోకి వచ్చినట్లు స్పష్టం**
**నందినగర్‌లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్**

హైదరాబాద్ జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన, ఈ రోజు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ నెల 3వ తేదీన జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆయన రక్తంలో చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి చేరాయని స్పష్టం చేశారు. జ్వరం కూడా తగ్గడంతో నిన్నటి నుంచే ఆయన ఉత్సాహంగా ఉన్నారని, పార్టీ నేతలతో కూడా మాట్లాడారని తెలిసింది. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో ఆయన్ను డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు అనుమతించారు.




# రోజుకు 10 గంటలు పని
## తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు

హైదరాబాద్ జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేయడానికి అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించకూడదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించకూడదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పనివేళలు సవరించినట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.

## అమరావతికి
# మరో 20 వేల ఎకరాలు..

- సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్
- సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
- రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
- నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
- నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి
- గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు



అమరావతి, జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా

- తరువాయి 2లో..



## సింహాచలం క్షేత్రంలో భక్తులకు
# తప్పిన ప్రమాదం

- సింహాచలంలో భక్తులకు తప్పిన పెను ప్రమాదం
- గిరి ప్రదక్షిణ తొలి పావంచా వద్ద కూలిన రేకుల షెడ్డు
- ఘటన జరిగినప్పుడు కింద ఎవరూ లేకపోవడంతో ఊరట
- పునాదులు బలహీనంగా ఉండటమే ప్రమాదానికి కారణం
- నిర్మాణ నాణ్యతపై తలెత్తుతున్న సందేహాలు

విశాఖపట్నం జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖ జిల్లాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం సింహాచలంలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తుల కోసం తొలి పావంచా వద్ద నిర్మించిన భారీ రేకుల షెడ్డు ఒక్కసారిగా కుప్పకూలింది. అదృష్టవశాత్తూ, ఈ దుర్ఘటన జరిగిన సమయంలో షెడ్డు కింద భక్తులెవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం

- తరువాయి 2లో..

# తెరుచుకున్న తుంగభద్ర గేట్లు..

అమరావతి, జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు క్రమంగా వరద పెరుగుతోంది. కృష్ణా, తుంగభద్ర నదుల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వరద పెరుగుతోంది. శుక్రవారం కర్ణాటకలోని తుంగభద్ర గేట్లు తెరుచుకున్నాయి. ప్రాజెక్టుకు 75,612 క్యూసెక్కుల ప్రవాహాలు చేరగా 58 గేట్లకు గాను 21 గేట్లను ఎత్తి 62,612 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.





తెరుచుకున్న తుంగభద్ర ప్రాజెక్టు సామర్థ్యం 105.79 టీఎంసీలకు.. ప్రస్తుతం 75.84 టీఎంసీలున్నాయి. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 1,09,777 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఏపీ, తెలంగాణ విద్యుదుత్పత్తి కోసం 56,998 క్యూసెక్కులను వినియోగిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలకు ప్రస్తుతం 169.86 టీఎంసీలున్నాయి. తుంగభద్ర గేట్లు తెరవడంతో శ్రీశైలానికి వరద మరింత పెరిగే అవకాశముంది. ఇక ఆల్మట్టికి వరద స్థిరంగా

- తరువాయి 2లో..

## ఇకపై మూడు నెలలకొకసారి
# జాబ్ మేళాలు..

అమరావతి, జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, ఐటీ శాఖల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నత విద్య, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలపై సమీక్ష నిర్వహించిన ఆయన, రాష్ట్ర నిరుద్యోగులకు శుభవార్త తెలిపారు. స్కిల్ పోర్టల్‌ను సెప్టెంబర్ 1 నాటికి సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ పోర్టల్ ద్వారా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ మేళాలు నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు భాషా సబ్జెక్టు మార్కులను సగటుగా ఇవ్వాలని తెలిపారు. ఆగస్టు నాటికి డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించారు.స్కిల్ (నైపుణ్య) పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే రెజ్యూమె ఆటోమేటిక్‌గా సిద్ధమయ్యేలా ఉండాలన్నారు లోకేష్.
రాష్ట్రంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కార్యక్రమాన్ని ఉద్యోగాల కోసం ఈ పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి కేంద్రం రూ.600 కోట్లు కేటాయించిందని అధికారులు

- తరువాయి 2లో..



తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## చైనాతో దోస్తీకి దేశాల ఉబలాటం

అమెరికా, భారత్, జపాన్, ఆస్ట్రేలియా దేశాల కూటమిని 'క్వాడ్'గా పిలుస్తున్నారు. ఈ కూటమి జూలై 1న వాషింగ్టన్ డి.సి.లో సమావేశమై ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేసింది. దీన్ని పరిశీలించినవారికి 'క్వాడ్' దాని సుదీర్ఘ పయనంలో మొదటిసారిగా అస్పష్టతకు స్వస్తి పలికి, తన ప్రధాన కర్తవ్యాన్ని వెల్లడించినట్లుగా కనిపించింది. సముద్ర జలాలలో చైనా చర్యలను అది ఈసారి గతంలోకన్నా ఎక్కువగా వేలెత్తి చూపుతూ విమర్శలను గుప్పించింది.

ఇతర దేశాలను ఆర్థికంగా లొంగదీసుకునేందుకు అనుసరిస్తున్న ఎత్తుగడలు, ధరలలో కపటత్వం, సరఫరాలకు అవాంతరాలు కల్పించడం, కీలక ఖనిజాల ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరించేందుకు మార్కెటేతర సూత్రాలను ఉపయోగించుకోవడం వంటివాటిని ప్రస్తావిస్తూ చైనాను కడిగేసింది. అదే సమయంలో, ప్రకటనకు ఉపయోగించిన భాషలో దౌత్యపరమైన యుక్తిని ప్రదర్శించింది.

**తేటతెల్లమైన చైనా తీరు**

'క్వాడ్' సమావేశమైన ప్రతిసారీ బీజింగ్‌పై కత్తులు నూరుతూనే ఉంది. కానీ, ఈ వారంలో జరిగిన సమావేశం తమ లక్ష్య సాధనపై సంకోచాలకు తావు ఇవ్వలేదు. అవి సముద్ర జలాల్లో భద్రత, ఆర్థిక భద్రత, కీలక, ప్రవర్ధమాన టెక్నాలజీలు, మానవతా సహాయంలో సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించాయి. కానీ దృష్టి అంతా చైనాపైనే ఉండటంతో ఎజెండాలోని అంశాలు మరుగున పడ్డాయి. కానీ, దౌత్యపరంగా చైనాను తీవ్రంగా మందలించడం అరుదైన విషయం కనుక 'క్వాడ్' ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఐదేళ్ళ విరామం తర్వాత, చైనా భౌగోళిక రాజకీయ యవనికపై తిరిగి తన పాత్రను చేజిక్కించుకునే ప్రయత్నంలో ఉండటం వల్ల అదే పెద్ద అంశంగా మారింది.

కోవిడ్%-%19 మహమ్మారి 2020 ప్రారంభంలో ప్రపంచ దేశాలను అతలాకుతలం చేయడం ప్రారంభించింది. సమాచారాన్ని బయటకు పొక్కనీయని వ్యవస్థల వల్ల ఏర్పడే ప్రమాదాలు ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి విధ్వంసకర పర్యవసానాలకు దారితీయగలవో ఆ సందర్భంగా ప్రపంచానికి తెలిసి వచ్చింది. తూర్పు లద్దాఖ్ లోకి చైనా దళాలు చొచ్చుకు రావడంతో భారత్ అప్రమత్తమైంది. భారతీయ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించేందుకు సుముఖంగా ఉన్న, మొండిగా మారిన పొరుగుదేశం నుంచి ఎదురుకాగల ప్రమాదాలను ఇండియా గ్రహించింది. తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రాలలో, తైవాన్ చుట్టుపక్కల జలాలలో చైనా దూకుడు కొనసాగుతూండటంతో చైనాకున్న ప్రాదేశిక, సాగర జలాల ఆకాంక్షలు ఆ ప్రాంతంలోని దేశాలకు తేటతెల్లమయ్యాయి. అభివృద్ధికి ఊతంగా నిలుస్తామనే సాకుతో రుణాలు, పెట్టుబడుల రూపంలో కొన్ని దేశాలలోకి చైనా ప్రవేశించి తర్వాత అక్కడ స్థావరాలు ఏర్పరుచుకుని మాటువేయడం, వనరులను చేజిక్కించుకునే ప్రయత్నం చేయడంతో ప్రపంచంలోని పేద దేశాలు అది మేకవన్నె పులిలా వ్యవహరిస్తోందని తెలుసుకున్నాయి. సాంకేతిక, సైనిక, ఆర్థిక రంగాల్లో చైనా ముందడుగు వేయడంతో అది తనకు 'సమ-స్థాయి పోటీదారు'గా అవతరించిందని అమెరికా ఉలిక్కిపడింది.

**2025తో మారిన పరిస్థితి**

ట్రంప్, బైడెన్‌లతోపాటు కొందరు ఇండో-పసిఫిక్ నాయకులు చైనాకు ముకుతాడు వేయక తప్పదని నిర్ణయానికి వచ్చారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రాబల్యానికి అడ్డుకట్ట వేసేందుకు అమెరికా కొత్త కూటమిలను నిర్మించడం మొదలెట్టింది. అమెరికా వ్యూహాత్మక, రక్షణ అవసరాలను వ్యాపార అవకాశాలతో ముడివేసింది. అంతవరకు నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన పసిఫిక్ దీవుల వంటి ప్రాంతాలకు అది తన అభివృద్ధి, వాతావరణ, భద్రతా అడుగుజాడలను విస్తరింపజేసింది.

సరిగ్గా అదే సమయంలో, చైనా ఆంతరంగిక బలహీనతలు మరింత ప్రస్ఫుటమయ్యాయి. కోవిడ్-19 సందర్భంగా, బీజింగ్ చేపట్టిన అణచివేత చర్యలు ఎదురుతన్నాయి. స్థిరాస్తులు, మౌలిక సదుపాయాల రంగాలు సృష్టించిన విజృంభణ గాలి బుడగలా పేలి సంక్షోభానికి కారణమైంది. మితిమీరిన ఉత్పత్తితో పోల్చి చూస్తే దేశీయ వినిమయం సన్నగిల్లింది. సాపేక్షంగా చూస్తే ఈ ప్రాంతంలో దానికి మిత్రదేశాలు ఏవీ లేనట్లు కనిపించింది. చైనాతో ఎడమొహం పెడమొహంగా వ్యవహరించే అంతర్జాతీయ ధోరణి 2020 నుంచి 2024 వరకు కొనసాగింది. కానీ చైనాతో చెలిమి చేయాలని మళ్ళీ ప్రతి దేశం కోరుకుంటున్న స్థితికి 2025 అంకురార్పణ చేసినట్లుగా కనిపిస్తోంది.

ఎందుకంటే, ఐరోపా-అట్లాంటిక్ మధ్య, ఇండో-పసిఫిక్ మధ్య సంబంధాలను పటిష్టపరిచే ప్రయత్నం చతికిలపడింది. రష్యా-చైనా మరింత కలసిగట్టుగా పనిచేస్తున్నాయి. 'నాటో', ఇండో-పసిఫిక్ మిత్ర దేశాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేందుకు అమెరికా చేస్తున్నది ఏమీ లేదు. ఎవరి రక్షణను వారు సమాంతరంగా పెంపొందించుకోవాల్సిందిగా అది రెండింటిపైన ఒత్తిడి తెస్తోంది. అందుకే ద హేగ్ 'నాటో' శిఖరాగ్ర సదస్సుకు దూరంగా ఉండాలని ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, జపాన్ నిర్ణయించుకున్నాయి.

చైనాతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఐరోపా దేశాలు సమష్టిగానూ, విడివిడిగానూ కూడా కోరుకుంటున్నాయి. ఎప్పుడు ఎలా వ్యవహరిస్తుందో తెలియని అమెరికా వైపు మొగ్గేకన్నా, చైనాతో సన్నిహిత కార్యనిర్వాహక సంబంధాలను నెలకొల్పుకోవడమే మేలని ఐరోపాలోని అనేక మందికి అనిపిస్తోంది. సాక్షాత్తూ అమెరికాయే చైనాతో ఒప్పందం కుదుర్చుకోవాలని కోరుకుంటున్నట్లుగా సంకేతాలు పంపిస్తోంది. ట్రంప్ ఒక అగ్రస్థాయి వ్యాపార ప్రతినిధి బృందంతో చైనాను సందర్శించే ఆలోచనలో ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి.

పొరుగు దేశాలూ అదే బాటలో...

భద్రతాపరంగా చైనాతో జపాన్‌కు ప్రాథమికంగానే వైరుధ్యం ఉంది. దానికి తోడు టోక్యోకు పరిస్థితులను ట్రంప్ మరింత విషమంగా మార్చారు. అమెరికాతో మంత్రిత్వ స్థాయి చర్చలను జపాన్ రద్దు చేసుకుంది. మోటారు వాహనాల సుంకాలపై అది అమెరికాతో బాహాటంగానే తగవు పడుతోంది. దక్షిణ కొరియాలో ఇంతకుముందరి ప్రభుత్వం అమెరికాకు అనుకూలంగా ఉండేది. ప్రస్తుత నూతన ప్రభుత్వం విదేశాంగ విధానంలో మరింత సమతూకంతో కూడిన దృక్పథాన్ని ప్రదర్శిస్తోంది. 'ఆకస్' ఒడంబడికను సమీక్షించాలనే పెంటగాన్ అభిప్రాయం ఆస్ట్రేలియాను అస్థిమితానికి గురి చేసింది. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌ను ట్రంప్ ఇంతవరకూ కలుసుకోలేదు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ సైనిక ప్రతిస్పందన వెనుకనున్న శక్తి చైనాయే అయినప్పటికీ, చైనాతో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ, చైనాతో సయోధ్యకు వెనుకాడబోమనే సంకేతాలను భారత్ బహిరంగంగానే పంపుతోంది. చైనాతో తేల్చుకోవాల్సిన అంశాలు భారత్‌కు చాలానే ఉన్నాయి. వస్తూత్పత్తి రంగంలో చైనా ప్రాబల్యం వల్ల వాణిజ్యపరంగా చాలా అసమతౌల్యం ఉంది. దక్షిణాసియాలో భారతదేశానికి వ్యతిరేకంగా పావులు కదపడంలో బీజింగ్ బిజీగా ఉంది. కానీ తాను మధ్యవర్తిత్వం నెరపడం వల్లనే భారత్-పాక్ ఇటీవల యుద్ధాన్ని విరమించాయనే ట్రంప్ అసత్య వచనాలతో అమెరికాతో న్యూఢిల్లీకి రాజకీయపరమైన సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. వాణిజ్యంపై చర్చలు కూడా పూర్తిగా ఒక కొలిక్కి రాలేదు. ఇవన్నీ చైనాకు సంతోషం కలిగించేవే.

గత నాలుగేళ్ళలో, చైనా కుప్పకూలేంత స్థితికి వెళ్ళలేదు. దాన్ని ఏకాకినీ చేయలేకపోయారు. అలా అని చైనా ఇపుడు ప్రపంచంపై పెత్తనం చలాయించగల స్థితిలోనూ లేదు. కానీ, బీజింగ్‌కు అనుకూలంగా పరిస్థితులు పరిణమిస్తున్నాయి. దౌత్యపరంగా ఉన్న ఈ ప్రతికూల వాతావరణాన్ని లెక్కలోకి తీసుకుంటూ విశ్వసనీయమైన, పటిష్టమైన ఎజెండాను రూపొందించే సవాల్‌ను 'క్వాడ్' తదుపరి అధ్యక్ష హోదాలోకి వచ్చే భారత్ ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# బనకచర్లపై కేంద్ర అభ్యంతరాలపై ఏపీ ప్రభుత్వం కసరత్తు

### బనకచర్ల ప్రాజెక్ట్ పై కేంద్ర జలసంఘం అభ్యంతరాలు

కేంద్రం అభ్యంతరాలపై దృష్టి పెట్టిన ఏపీ సర్కార్..

కేంద్ర అభ్యంతరాలపై ఏపీ ప్రభుత్వం కసరత్తు..

అమరావతి జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**బనకచర్ల ప్రాజెక్ట్ పై కేంద్ర జలసంఘం అభ్యంతరాలపై దృష్టి పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. కేంద్ర అభ్యంతరాలపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. ఏపీ ఇరిగేషన్ సలహాదారు అధికారులతో సమావేశం అయ్యారు.. అయితే, కేంద్ర జలసంఘం.. అడిగిన లెక్కలుపై చర్చ సాగుతోంది.. కేంద్ర ప్రభుత్వ సంస్థ వాప్కోస్.. నీటి లెక్కలపై అధ్యయనం చేస్తోంది.. ఎల్లుండికి ప్రాథమిక నివేదిక సిద్ధం చేయనున్నారు ఇరిగేషన్ అధికారులు. ఆ తర్వాత ఢిల్లీ వెళ్లి కేంద్ర జలసంఘంతో సమావేశం కానున్నారు ఏపీ అధికారులు..**





కాగా, ఈ మధ్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య బనకచర్ల ప్రాజెక్టు తీవ్ర వివాదంగా మారింది.. ఎలాగైనా బనకచర్లను అడ్డుకుంటామంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించగా.. మిగులు జలాలనేకదా? మేం వాడుకునేది.. అభ్యంతరాలు ఎందుకంటూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రశ్నించింది.. అయితే, దీనిపై కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదులు కూడా చేశారు తెలంగాణ సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి.. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిక కేంద్ర సర్కార్ షాక్ ఇచ్చింది.. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలను వెనక్కి పంపింది కేంద్రం.. పర్యావరణ అనుమతులు తిరస్కరించింది.. పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే సీడబ్ల్యూసీ పరిశీలించాల్సి ఉందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.. గోదావరి నది జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ అవార్డ్ లు దీని పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది.. ఈ ప్రాజెక్టుపై అనేక విధాలుగా ఫిర్యాదులు వచ్చయన్న కమిటీ.. గోదావరి నది జాలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ అవార్డును ఉల్లంఘించినట్లు అవుతుందని ఫిర్యాదులు వచ్చాయని పేర్కొంది.

## చిన్నారుల కలల సాకారానికి అండగా నిలుస్తాం: మంత్రి లోకేశ్

అమరావతి జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తమకు చదువు చెప్పించాలంటూ నెల్లూరు కమిషనర్‌కు ఇద్దరు చిన్నారులు విజ్ఞప్తి చేయడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. చదువు కోసం కమిషనర్‌ను చిన్నారులు ప్రాధేయపడటం కలచివేసిందన్నారు. 'ఓ సారూ.. మాకూ చదువు చెబుతారా?' అంటూ ఇద్దరు చిన్నారులపై ఈటీవీ భారత్‌లో వచ్చిన కథనంపై నారా లోకేశ్ స్పందించారు. చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్ల చదువుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య అని, చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అండగా నిలుస్తామని అన్నారు.





## ఆత్మహత్యకు పాల్పడిన ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహమూర్తిరాజు

విజయవాడ, జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహమూర్తిరాజు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయోధ్యనగర్ క్షత్రియభవన్‌లో ఆయన బలవన్మరణానికి పాల్పడినట్టు గుర్తించారు. గతేడాది స్నేహితుడి హత్య కేసులో నిందితుడిగా ఉన్న నరసింహమూర్తిరాజు.. ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనూహ్యంగా ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించిన పోలీసులు.. ఆత్మహత్యకుగల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు..

భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు. అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హొటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింహాచలం క్షేత్రంలో భక్తులకు తప్పిన ప్రమాదం

జరగలేదని అధికారులు తెలిపారు. దీంతో భక్తులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తుల సౌకర్యార్థం ఈ తాత్కాలిక షెడ్డును ఇటీవల ఏర్పాటు చేశారు. అయితే, షెడ్డు పునాదులను కాంక్రీటుతో పటిష్టం చేయకుండా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు. భారీ షెడ్డు బరువును బలహీనమైన పునాదులు మోయలేకపోవడంతో అది ఒక్కసారిగా నేలమట్టమైంది. సాధారణంగా ఈ ప్రాంతంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం సింహాద్రి అప్పన్న దయేనని భక్తులు అంటున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో చేపట్టే నిర్మాణాల నాణ్యతపై భక్తుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది.

## తెరుచుకున్న తుంగభద్ర గేట్లు..

కొనసాగుతోంది. 94,767 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. లక్ష క్యూసెక్కులను దిగువకు విడుస్తున్నారు. జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాలు వస్తుండగా 14గేట్ల ద్వారా 95,566, విద్యుదుత్పత్తి ద్వారా 29,494 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. 19వ గేట్‌కు కొత్త క్రెస్ట్ గేట్ ఏర్పాటునకు ఉంచిన మాయాది (జూలై/నవంబర్ 2025) .మొత్తం 33 గేట్లలో ఒకదాని ఉద్దీపన - మొత్తంగా 51.9 కోట్ల పరిమాణంలో అక్కడి మరమ్మతులు ప్లాన్‌లో ఉన్నాయి. స్థానిక అధికారులు ప్రజలకు తీర ప్రాంతాల నుంచి దూరంగా ఉండి, సక్రమంగా ఎవరకనుగుణ మార్గదర్శకత్వంలో ఉండమని సూచిస్తున్నారు.

## ఇకపై మూడు నెలలకొకసారి జాబ్ మేళాలు..

మంత్రికి వివరించారు. ఆగస్టు 7 నుంచి 'అక్షర ఆంధ్ర' పేరుతో రాష్ట్రంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామన్నారు. మరోవైపు ఇటీవల జరిగిన పరీక్షల్లో డీఎస్సీ (%ణూజ%) లో ఎంపికైన వారికి ఆగస్టు నాటికి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. హైస్కూల్ ప్లస్‌లో లెక్చరర్ల నియామకంపై చర్యలు తీసుకోవాలని డిగ్రీలో యూజీసీ నిబంధనల ప్రకారం కోర్సులు ఉండాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రంలో కాలేజీల్లో సీట్ల భర్తీలో విద్యార్థుల అంగీకారం, ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ కౌన్సెలింగ్, వృత్తి విద్య, వ్యక్తిగత భద్రతపై శిక్షణ ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ (%ఛ్మీతీ జాశీవంష్ట్ర%) సూచించారు. గతంలో ఆలస్యం అయిన నియామకాల విషయంలో ఇకనుంచి వేగంగా చర్యలు తీసుకోవాలని, విద్యారంగంలో ఖాళీలను భర్తీ చేయడం తక్షణ అవసరమని పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే, మంత్రి లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయాలు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కొత్త ఆశలను కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి నూతన దిశగా మంత్రిత్వ శాఖ అడుగులు వేస్తోంది. పోర్టల్, ఉద్యోగ మేళాలు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకోసం తీసుకుంటున్న చర్యలు నిరుద్యోగ యువతకు ఊరట కల్గిస్తున్నాయి.

# రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు కావాలి

విశాఖపట్నం జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**2047 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు కావాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో సివి ఏపీ ( క్యాన్యూట్యూన్ విజన్ యాక్షన్ ప్లాన్ )కార్యాలయాలను ప్రారంభిస్తున్నామని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన అధికారులతో మాడుగుల జిల్లా పరిషత్ అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు.**



విజన్ కార్యాలయాల ద్వారా రాష్ట్ర తలసరి ఆదాయాన్ని ఏ విధంగా రెట్టింపు చేయాలో చర్చించి అమలు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే అప్పారావుతోపాటు నియోజకవర్గ ప్రత్యేక అధికారి మోహన్రావు, ఎంపీపీ రాజారామ్, నాలుగు మండలాల డివిజన్ అధికారులు, తహసిల్దారులు ,జిల్లా పౌరసరఫరాల అధికారి, పి ఆర్ ,ఆర్ డబ్ల్యు ఎస్ ,ఎడ్యుకేషన్ ,హెల్త్ ,హౌసింగ్ ,ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు

# మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది: దలైలామా

**టిబెట్ : టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని..ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో.. ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులోభాగంగా టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తూ మరో 30-40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ..తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు**



**పేర్కొన్నారు.**

ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు.

కాగా.. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు.

పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని (పునర్జన్మ పొందిన బాలుడిని) ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

# అప్పుడేమో 90 డిగ్రీల వంతెన..

## ఇప్పుడు పాములా మెలికలు తిరిగిన మరో వంతెన

**మధ్యప్రదేశ్ : మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఇటీవల 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. అంతలోనే అక్కడికి దగ్గర్లోని సుభాష్‌నగర్‌లో నిర్మించిన పాములా మెలికలు తిరిగిన రైల్వే ఓవర్ బ్రిడ్జి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాని నిర్మాణంలో ఇంజినీరింగ్ వైఫల్యం కారణంగా ఎనిమిది గంటల్లో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. రూ.40 కోట్లతో దీనిని నిర్మించినట్లు తెలుస్తోంది. భోపాల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు ఈ వంతెన మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది.**



ఈ వంతెన వల్ల సుభాష్ నగర్ ప్రాంతంలో రద్దీ తగ్గినప్పటికీ దాని నిర్మాణం పలుచోట్ల మెలికలు తిరిగి ఉండడం వల్ల కొన్ని సెకన్లలోనే పలుమార్లు మలుపులు తీసుకోవాల్సి వస్తుందని స్థానికులు పేర్కొన్నారు. దీనివల్ల రాత్రి సమయాల్లో, అధిక వేగంతో ప్రయాణించే వాహనదారులు మలుపుల వద్ద నియంత్రణ కోల్పోయి..ప్రమాదాల బారినపడుతున్నారన్నారు. ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి గాలిలో పల్టీలు కొట్టిందని.. మరోసారి ఓ స్కూల్ వ్యాన్ డివైడర్‌ను ఢీకొట్టడంతో అందులోని విద్యార్థులకు గాయాలయ్యాయన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకుండా వెంటనే తగిన చర్యలు తీసుకొని.. మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాజధాని భోపాల్‌లో ఐష్‌బాగ్ వద్ద రూ.18 కోట్లతో ఇటీవల కొత్తగా ఓ రైల్వే వంతెన నిర్మించారు. అయితే, అది 90 డిగ్రీల మలుపు కలిగిఉండటం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు దుయ్యబట్టారు. నిర్మాణ సంస్థ మాత్రం ఆ డిజైన్‌ను సమర్థించుకుంది. సమీపంలో మెట్రో రైల్‌స్టేషన్, భూమి కొరత దృష్ట్యా ఇలా నిర్మించడం తప్ప మరో మార్గం లేదని వివరణ ఇచ్చింది. కొంచెం అదనపు భూమి అందుబాటులో ఉంటే ఆ మార్గం సవ్యంగానే ఉండేదని చెప్పింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. వంతెన పునరుద్ధరణ కోసం ఓ కమిటీని సైతం ఏర్పాటుచేసినట్లు ముఖ్యమంత్రి

# వైరల్ ఫీవర్‌తో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్‌కు పరామర్శించిన నేతలు



నర్సీపట్నం జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఐదు రోజులుగా వైరల్ ఫీవర్‌తో విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

విషయం తెలుసుకున్న అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్‌తో పాటు యలమంచిలి ఎంపిపి గోవింద్, నాయకులు శరగడం చిన అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మానుకొండ సూర్యవతి వర్ధంతి కార్యక్రమం



నర్సీపట్నం జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఐద్వా రాష్ట్ర నాయకురాలు దివంగత మానుకొండ సూర్యావతి జీవితం, మహిళల కోసం ఆమె చేసిన కృషి ఆదర్శనీయమని ఐద్వా జిల్లా నాయకులు ఎల్.గౌరీ, కెవి.సూర్యప్రభ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తవీధిలో ఐద్వా ఆధ్వర్యంలో మానుకొండ సూర్యవతి 31వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సూర్యవతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సూర్యవతి మహిళల ఉద్ధరణకు జీవిత కాలం పాటు పడ్డారని చెప్పారు.

ప్రజాప్రతినిధిగా కూడా ఆమె సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు, సభ్యులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



నర్సీపట్నం జులై 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నర్సీపట్నం ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.త్రిమూర్తులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నంలో సమ్మె విజయవంతం చేయాలంటూ ప్రచార జాతను జెండా ఊపి ప్రారంభించారు.**

ఈ సందర్భంగా త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 10 గంటల పని పెంపును ఉపసంహరించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వం రక్షించాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి పని 200 రోజులు రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో ఈ సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమ్మెలో వివిధ రంగాల కార్మికులు, ఇతర ప్రజానీకం పాల్గని కష్టజీవుల సత్తా చూపించాలన్నారు. నర్సీపట్నం, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం గొలుగొండ మండలాల్లో ఈ ప్రచార కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరెల్లి చిరంజీవి, కళాసి కార్మికులు పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

ఆదివారం 06 జులై 2025

## వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం జులై 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యానిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఈ ఒ వేంకటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అబ్బాయి వెంకన్న, కౌన్సిలర్ గండి హారికస్వామి, ఏడిద శ్రీను, గంధం శ్రీను, కుంచె వెంకన్నబాబు, బండారు వెంకన్న, నల్లా చిట్టి తదితరులు పాల్గొన్నారు







## త్వరితగతిన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తాం..

### మండలం పాలగుమ్మి గ్రామంలో పాల్గొన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు







**అమలాపురం జులై 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి గ్రామంలో పాల్గొన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గ్రామంలో పర్యటించి కూటమి ప్రభుత్వం ఏడాది చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఆనందరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర టిడిపి సెల్ అధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, మాజీ %ఓజ్ఞ్ఎ% శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, మట్టా మహాలక్ష్మిప్రభాకర్, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చంటిరాజు,పాలగుమ్మి సూర్య నాగ శ్రీనివాసరావు, దొమ్మేటి వెంకటేశ్వరరావు, %వీ ఎ నా =% విశ్వంధరాజు. %దీ%. ఈశ్వరప్రసాద్, %+% ప్రసాద్.%వీ%. రాజబాబు సతీష్.బి. శ్రీకృష్ణ వెంకటేశ్వరావు. పేరి సత్యనారాయణమూర్తి.%ణ% జగన్నాధ రాజు. గనిశెట్టి సత్యనారాయణ, కుడిపూడి వెంకటేశ్వరరావు,మంద గెద్దయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం జులై 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, నల్లా స్వామి, అబ్బాయి వెంకన్న,దిన్నా బాబు, గెల్లా మినాకుమారి. కుంచె రమేష్, గంధం శ్రీను,వలవల శివరావు, నల్లా చిట్టి, నల్లా సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జగన్మోహిని కేశవస్వామి వారి సేవలకు రూ.20,348 విరాళం.




**ఆత్రేయపురం: జూలై 05, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ పుణ్యక్షేత్రం, స్వయంభు, శాలగ్రామశిల అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసిన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో అన్నదాన పథకానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం వాస్తవ్యులు గోరింట అయ్యప్ప వెంకట రామకృష్ణ కుమార స్వామి రాజు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామివారి అన్నదాన పథకానికి రూ.5116.00, ఒక సంవత్సరం నిత్య గోత్రనామార్చన నిమిత్తం రూ. 10,116, ఒక సంవత్సరం ప్రతీ శుక్రవారం కుంకుమార్చన నిమిత్తం రూ. 5,116 వెరశి రూ.20,348లు సమర్పించియున్నారు. దాతకు శ్రీ స్వామి వారి చిత్రపటం, చరిత్ర పుస్తకం, శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాదికారి భాగవతుల వెంకట రమణమూర్తి, ఆలయ అర్చకులు, వేద పండిట్, ఆలయ సిబ్బంది దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెర్లపాలెంలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ.



**ఆత్రేయపురం: జూలై 05,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలోని ఎం.పి.పి. స్కూల్ నెం. 3 మాదిగపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం కింద ప్రభుత్వం అందజేసిన యూనిఫాంలు గ్రామ సర్పంచ్ మెర్ల రాము చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛంగా, సమానంగా పాఠశాలలో హాజరయ్యేందుకు యూనిఫాం ఎంతగానో దోహద పడుతుందన్నారు. విద్యా రంగాన్ని అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన సౌకర్యాలు అందించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ, స్కూల్ చైర్మన్ యార్లగడ్డ దయామణి, వైస్ చైర్మన్ దిగుమర్తి వెంకటలక్ష్మి, స్కూల్ మాస్టర్ చిప్పాడ సత్యనారాయణ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులుగా కోనపల్లి ప్రియాంక, యార్లగడ్డ శ్రావణి, ఆకుమర్తి నాగలక్ష్మి, ఉండ్రాజవరపు ఉష హాజరయ్యారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి.

### -ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**కొత్తపేట: జూలై 05, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కొత్తపేట మండలం మోడేకుర్రులోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర కిట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించి, పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉత్సాహపరిచి బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును మెరుగ్గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పాఠశాల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా విద్యార్థుల అభివృద్ధికి విద్యార్థిమిత్ర కిట్లు ఉపయోగ పడతాయని ఎమ్మెల్యే బండారు అన్నారు.

## పెన్షన్ రాని వితంతువులపై ప్రభుత్వం దయ చూపాలి.

### -టిడిపి నేత బొక్కా ప్రసాద్.



**కొత్తపేట: జూలై 05,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గత ఎన్నికల ప్రచారంలో పెన్షన్ల పెంపుపై ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెన్షన్ అమౌంట్ పెంచి ఎంతో మందికి ఊరట కలిగించింది. అయితే గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో చిన్న వయస్సులో భర్తను కోల్పోయిన అనేక మంది మహిళలకు వితంతువుల పెన్షన్ మంజూరు చేయకపోవడం వల్ల, వారు ఇప్పటికీ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం భర్తలు పెన్షన్ పొందుతూ మరణించిన వారయితే, వారి భార్యల పేర్లకు వెంటనే వితంతువుల పెన్షన్ మంజూరు చేస్తున్నా, స్వల్ప వయస్సుల్లో రోడ్డు ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్యాల వలన భర్తను కోల్పోయిన అనేక మంది మహిళలు గత రెండేళ్లకు పైగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇటువంటి బాధిత కుటుంబాలు ఆర్థికంగా మాత్రమే కాక, మానసికంగా, సామాజికంగా కూడా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ జీవితాన్ని గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం పెన్షన్ రాని వితంతువులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి వెంటనే పింఛను మంజూరు చేయాలని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు బొక్కా ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైన చర్యలు తీసుకుని వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా, కూటమి ప్రభుత్వం తమ ఏడాది సుపరిపాలనలో మరో గొప్ప అడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

## అంబటి కిషోర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**రావులపాలెం: జూలై 05,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన మిత్రులు, అభిమానులు ఆదర్శంగా ఆయన సేవా కార్యక్రమాలను తీసుకొని రావులపాలెంలో ఒక వినూత్న కానుకగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం రాజమండ్రి సంజీవని బ్లడ్ బ్యాంక్ సహకారంతో, రావులపాలెంలో జులై 5వ తేదీన ఘనంగా నిర్వహించబడింది. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు అండగా నిలవాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 21 మంది రక్తదాతలు స్ఫూర్తిగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అంబటి కిషోర్ మాట్లాడుతూ నా పుట్టినరోజును సేవా కార్యక్రమం రూపంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. టీమ్ నేను సైతం ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో ఇంకా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆశిస్తున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీమ్ నేను సైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు, కిషోర్ మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్, పలువురు నాయకులు



**కళ్యాణదుర్గం, జూలై 5 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి పంచాయతీకి నిధులు మంజూరు చేయడమే కాకుండా అభివృద్ధి కూడా చేస్తోందని మన కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్ని విధాలుగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి చెస్తున్నారని అందుకే తాము వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామన్నారు. ప్రజావేదికలో పసుపు కండువా వేయించుకుని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న శెట్టూరు మండలం ములకలేడు సర్పంచ్ లక్ష్మీదేవి, భర్త నాగరాజు, ఎన్. తిప్పేస్వామి, రాజు బాబు, రంగయ్యపాల్యం, మారుతి విజయ్ కుమార్, కవితమ్మ, రామక్క, గౌరమ్మలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా సర్పంచులను అప్పుల పాలు చేశారని సర్పంచులు కేవలం బొమ్మలుగా మాత్రమే మిగిలిపోయారని గ్రామాలను అస్తవ్యస్తంగా మార్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలకు పునర్జీవం పోశారని కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడా పంచాయతీల అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ఎంపీటీసీ లింగప్ప, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, డీడీ మూర్తి నరసింహమూర్తి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, సర్పంచ్ కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నగేష్ యాదవ్, రుద్రముని, గోవిందప్ప, సుబ్బరాయుడు, వీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లండన్ బిజినెస్ స్కూల్ నుండి శ్రియారెడ్డికి ఎంబీఏ పట్టా

## -ఆనందంలో తల్లిదండ్రులు



**రాజమహేంద్రవరం, జూలై 5 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** విశ్వవిఖ్యాత లండన్ బిజినెస్ స్కూల్ నుండి ప్రారిశ్రామిక వేత్త మేడపాటి అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకురాలు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి దంపతుల కుమార్తె మేడపాటి హంసిని శ్రియారెడ్డి ఎంబీఏ పట్టా పొందారు. గురువారం థి రాయల్ ఫెస్టివల్ హాల్ ఆవరణలో జరిగిన కాంగ్రెగేషన్ కార్యక్రమంలో ఆమె తన పట్టాను అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో పెప్సికో మాజీ చైర్మన్ ఇంద్రానుయి కూడా గౌరవ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి శ్రియారెడ్డి తల్లిదండ్రులు మేడపాటి అనిల్‌రెడ్డి, షర్మిలారెడ్డి, సోదరుడు అభినవ్ సిద్ధార్థ రెడ్డి, తాతయ్య వి.మనోహర్‌రెడ్డి, అమ్మమ్మ పద్మ, మేనమామ చైతన్యరెడ్డి, మేనత్త రమ్యలతో పాటు పలువురు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. శ్రియారెడ్డి రాజమహేంద్రవరంలో ప్రముఖ క్లాస్ 1 కాంట్రాక్టర్, సామాజికవేత్త, ప్రముఖ దాత స్వర్గీయ మేడపాటి సీతారామిరెడ్డి మనవరాలు. తన మనవరాలు సాధించిన ఘనతపట్ల నానమ్మ సుశీల ఆనందం వ్యక్తం చేశారు.

# ఆశ్రమ గిరిజన పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు



**పోలవరం, జూలై5 (తెలుగు రాష్ట్రం విలేకరి):** చేగొండపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైరల్ జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని జిల్లా మలేరియా నియంత్రణ అధికారి డాక్టర్ ప్రసాద్ చెప్పారు. చేగొండపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలోని కొందరు విద్యార్థులకు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారని, తక్షణమే చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సదరు ఆశ్రమం పాఠశాలలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎనిమిది మంది విద్యార్థులకు మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని, వారికి పోలవరం సిహెచ్‌సిలో చికిత్స అందించామన్నారు. వారిలో ఐదుగురు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని, మిగిలిన ముగ్గురు కూడా కోలుకుంటున్నారని, తాను, ఎల్ఎన్‌డిపేట పిహెచ్‌సి వైద్యాధికారి హాస్టల్‌ను సందర్శించి మిగిలిన పిల్లలందరినీ పరీక్షించామని, మిగిలిన విద్యార్థుల్లో ఎవరికి మలేరియా సోకకుండా అన్ని నియంత్రణ చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామంలో పూర్తి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టామని, బ్లీచింగ్ చాలించడం, దోమలు నిర్మూలన మందులను ఫాగ్గింగ్ చేయించామని, ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులో ఉందని డా. ప్రసాద్ చెప్పారు.

# పట్టిసీమకు జలకళ తీరనున్న రైతుల కల



**పోలవరం, జూలై 5(తెలుగు రాష్ట్రం విలేకరి):** పట్టిసీమ ఎత్తిపోతల పథకం జలకళను సంతరించుకుంది. సాగునీటి కష్టాలు తీరుతుండడంతో కుడి కాలువ ఆయకట్టు రైతుల కలలు నెరవేరి కళ్ళలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. గతంలో రైతుల సాగునీటి కష్టాలను కడతేర్చి రాష్ట్రంలో లక్షలాది ఎకరాల పంటభూములను, కృష్ణా, రాయలసీమలలో బీడు వారిన భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు గత టీడీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే ధ్యేయంగా ముందుకు సాగారు. 2015 సం వత్సరంలో ప్రాజెక్టు పనుల నిర్మాణం పూర్తయ్యేలోపు రైతులు సాగునీటి కష్టాలు తీర్చేం దుకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని సవాలుగా తీసుకుని 16 వందల కోట్ల రూ పాయల వ్యయంతో కేవలం ఏడాది వ్యవధిలో పట్టిసీమను నిర్మించి సాగునీటి విడుదలప్రారంభించారు. పట్టిసీమ ఆరంభం నుండి 2019 రబీ సీజను వరకూ 305.07 టిఎంసీల సాగునీటిని ఉమ్మడి పశ్చిమ డెల్టా, కృష్ణా డెల్టా, రాయలసీమకు అందించి కొత్త ఆయకట్టులో 7.2 లక్షల ఎకరాలకు, కుడి కాలువ కింద 3.20 లక్షల ఎకరాలకు సాగు నీరందించి కృష్ణా గోదావరి డెల్టాలో 2.50 లక్షల ఎకరాల రైతుల సాగునీటి కష్టాలను, 540 గ్రామాలలో 28.5 లక్షల ప్రజల తాగునీటి కష్టాలను తీర్చి అపరభగీరదుడిగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం తన ఐదేళ్ళ పాలనలో ఎత్తిపోతల పథకాన్ని, ఇరిగేషన్ లిఫ్టులను నిర్లక్ష్యం చేయడంతో రైతులు సాగునీరు లేక పంట విరామం పాటించాల్సిన అగత్యం ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఐదేళ్ళలో 2020 జూన్ 18 నుండి నవంబరు 2024 వరకూ కేవలం 41 టిఎంసీల నీటిని మాత్రమే విడుదల చేసింది. మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది జూలై నెలలో ఏడాది వ్యవధిలోపే 20.62 టిఎంసిల నీటిని విడుదల చేసి రైతులకు సాగు నీటిని అందించింది. ఈ ఏడాది మళ్ళీ తాజాగా పట్టిసీమను ప్రారంభించి తొలుత ఆరుమోటార్ల ద్వారా 2,124 క్యూసెక్కుల జలాలను అందించిన అధికారులు మోటార్ల సం ఖ్య తగ్గించి రెండు మోటార్ల ద్వారా 708 క్యూసెక్కుల జలాలను కుడి కాలువకు విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణా, రాయలసీమ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఆయకట్టు డెల్టాల రైతుల కళ్లలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. కృష్ణా, ఉమ్మడి పశ్చిమ డెల్టా, రాయలసీమ రైతుల సాగునీటి అవసరాల మేరకు ఈ సీజనుకి సాగునీరందించేం దుకు అధికారులు ప్రస్తుతం పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సిద్ధం చేశారు. విద్యుత్ బకాయిల్లోనూ గత ప్రభుత్వం కొర్రీలే : ప్రస్తుతం విద్యుత్ బిల్లుల ధరలు పెరిగిన నేపథ్యంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్వహణకు విద్యుత్ వినియోగానికి నెలకు 8 లక్షల రూపాయల నుండి 10 లక్షల వరకూ ఖర్చు అవుతున్నాయి.

# ఎమ్మెల్యే శిరీషాదేవిపై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**ఎటపాక, జూలై 5(తెలుగు రాష్ట్రం విలేఖరి):** రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేసిన అనుచిత వ్యాఖ్యలు పట్ల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సీనియర్ నాయకులు పాటి చలపతిరావు మాట్లాడుతూ అవినీతి ఆరోపణలలో గత ప్రభుత్వంలో ముందున్న మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి గురించి మాట్లాడటం సరికాదని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు వెనక్కు తీసుకోవాలని లేదంటే వైసీపీ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్ల పెంపు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13000 అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. మీ ప్రభుత్వంలో రోడ్లమీద తట్ట మట్టి వేయలేని పరిస్థితి నుండి ఇప్పుడు మా ప్రభుత్వంలో రోడ్లు అభివృద్ధి చేయడం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అసెంబ్లీలో ముంపు మండల ప్రజల గురించి ప్రత్యేకంగా మాట్లాడి గత వరదల సమయంలో ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం 3,000 వేల రూపాయలు అందజేశారని అలాగే తన సొంత ఖర్చులతో నియోజకవర్గ పరిధిలో ఎవరైనా అనారోగ్యం తో బాధపడితే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వరకు సొంత నిధులు తో అంబులెన్సు ఏర్పాటు చెయ్యడం తో పాటు వసతి గృహాల్లో జనరేటర్లు ఏర్పాటు చేశారని ఎవరికైనా ఆపద వస్తే తన వంతు సాయం చేసే ఎమ్మెల్యే పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా దారుణమని ఇలాంటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెనుబల్లి కుమారి, ఎంపీటీసీలు పాయం దేవి, పెనుబల్లి. కృష్ణ కుమారి, సర్పంచ్ మోసం రాజులు, ఉలవల శివ, కనకరాజు, పాటి సంపత్, మాచినేని రాజేష్, నలజల శ్రీకాంత్, నల్లజాల మధు, బాచినేని శ్రీకాంత్, కనితి మధు, దొండముడి రాంబాబు, చేకూరు రమేష్, ముత్యం సురేష, పెనుబల్లి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి డవలప్మెంట్ కమిటీ సందర్శన



**చింతూరు, జులై 5(తెలుగురాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ శీలం తమ్మయ్య మరియు కారం సత్యవతి ఆకస్మాత్తుగా సందర్శించడం జరిగింది. ఆస్పత్రి సూపరెంట్ డా. కోటి రెడ్డిని కలిసి ఆస్పత్రిలో వస్తున్నటువంటి పేషంట్ల గురించి, వివరాలు తెలుసుకోవడం జరిగింది. చింతూరు ప్రభుత్వాసుపత్రి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బోర్డర్ లో ఉన్నటువంటి సతీష్ గాడ్ మరియు ఒరిస్సా నుండి కూడా పేషంటు వస్తున్నారు. అలాగే నాలుగు మండలాల నుండి అనగా ఎటపాక, కూనవరం, విఆర్ పురం, చింతూరు నుండి సీజనల్ రోగాల బారీన పడి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రి, కానీ రోజుకి సుమారు 80 నుంచి 90 మంది పేషెంట్లు వస్తున్నారు. బెడ్స్ సరిపోకపోతే సూపరెంట్ డాక్టర్ కోటిరెడ్డి ఐటీడీఏ పిఓకి చెప్పి 20 బెడ్స్ ను కొనడం జరిగింది. పేషంట్లకు బెడ్లు సరిపోకపోతే వరండాలో బెడ్లుపెట్టి కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ జరుగుతున్నాయి. అయితే ఆసుపత్రిలో డాక్టర్ల కొరత కూడా ఉన్నది. 11 మంది డాక్టర్లు ఉండాలి, కానీ 5గురు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. 1. పిల్లలు డాక్టరు,2. ఎముకల డాక్టరు,3. ఎమ్మెస్ డాక్టర్,4. ఎండి డాక్టర్,5. ఈ ఎన్ టి డాక్టర్,6. కంటి డాక్టర్, మరియు స్టాఫ్ నర్సులు -3 అవసరం ఉన్నది. అలాగే ఆసుపత్రి అభివృద్ధి కోసం, మన గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి శిరీష దేవి గారి చొరవతో నిధులను మంజూరు చేసే విషయంలో కమిటీ మెంబర్స్ గా మా వంతు కృషి ఉంటుందని, త్వరలోనే 100 పడకల ఆసుపత్రి అవ్వబోతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# ప్లాస్టిక్ వాడకం నిర్మూలించే బాధ్యత అందరిపై ఉంది

## -సబ్ కలెక్టర్ కల్పశ్రీ



**రంపచోడవరం, జూలై5 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఏజెన్సీలో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వాడకం నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో ప్లాస్టిక్ వాడకం నిర్మూలించే విధంగా సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నివారించే బాధ్యత ప్రతి వ్యక్తి పై ఉందని అన్నారు. ఏజెన్సీలోని పర్యటక ప్రాంతంలో టూరిస్టులు ఎక్కడబడితే అక్కడ ప్లాస్టిక్ పడేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో చెత్తాచెదారం వేసే విధంగా అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ నివారణ కొరకు పర్యాటక ప్రాంతంలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, ఏజెన్సీలో ఎక్కడైనా ప్లాస్టిక్ సంచులు వినియోగించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## -సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్



**పోలవరం, జులై 5(తెలుగు రాష్ట్రం విలేకరి):** దేశ వ్యాప్తంగా జులై 09న కార్మిక రైతు, వ్యవసాయ కార్మిక, ఉద్యోగ సంఘాలు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాల ముఖ్యకార్యకర్తల సమావేశం పి ఎల్ ఎస్ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానుద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పని గంటల పెంపుతో పని భారం మోపడం ప్రభుత్వ దుచ్చర్యలను ఖండించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం స్కీమ్ వర్కర్స్ కు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దత్తు ధర ప్రకటించాలని ప్రభుత్వం ఎరువులు, యంత్రాలు సబ్సిడీ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కాపాడతామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఏడాది పాలనలో కార్మికులపై భారాలు మోపిందన్నారు. అనేక రంగాలకు పలు రకాల యాప్ ల పేరుతో ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. తక్షణమే పనిభారంలా ఉన్నా యాప్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మికులు రైతులు ఉద్యోగ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కారం భాస్కర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి భారతి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సి హెచ్ కుసుమ, పంచాయతీ వర్కర్స్ నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, దోపిడీ, హత్యలు, డోర్ డెలివరీలకు వైసీపీ కేరాఫ్ అడ్రస్



**చింతూరు, జులై 5(తెలుగు రాష్ట్రం విలేకరి):** మండల పార్టీ కార్యాలయం లో టీడీపీ నాయకులు మాట్లాడుతూ మాటలు కాదు మా పని మాట్లాడుతుందని ప్రతి ఇంటికీ న్యాయం ప్రతి కుటుంబానికి అభివృద్ధే లక్ష్యం ఇంటింటికీ సేవ ప్రతి హృదయంలో విశ్వాసం!వాగ్దానాల నుంచి కార్యాచరణకు ఇదే మా ఎమ్మెల్యే శిరీషా దేవి అని అన్నారు. సుపరిపాలనకు తొలి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరం అడుగులు వేస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికి ప్రతి గడప కు వెళ్తూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంటే మా ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తారా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం తో మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చంద్రబాబు నాయకత్వం మీద ప్రజలకు విశ్వాసం నమ్మకం ఉంది కాబట్టే అఖండ మెజార్టీని ఇచ్చారని టీడీపీ నాయకులు అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీల తో మీరు చేస్తున్న కుటిల కుట్రను ఎమ్మెల్యే శ్రీమతి శిరీషదేవి విజయభాస్కర్ ఎత్తి చూపడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మీ హయాంలో ప్రజలు అధికారులు భయభ్రాంతులకు లోనైతే నేడు ప్రజలు అధికారులు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. అమ్మవడి పేరుతో ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తామని మూడు సంవత్సరాలు మాత్రమే ఇచ్చి ఎగ్గొట్టిన చరిత్ర మీది అది కుడా కుటుంభం లో ఒక్కరికి మాత్రమే ఇచ్చారని మా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం లోనే ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ఇవ్వడంతో జిర్ణించుకోలేక మీ నాయకుడి దగా కోరు విధానంకు మద్దతిస్తూ నాయకుడు ముందు ఏదో చేశామని చెప్పుకోవడం కోసం పనిచేసే మా ఎమ్మెల్యే పై బురద జల్లడం మీకు తగునా అని టీడీపీ నాయకులు ప్రశ్నించారు. డోర్ డెలివరీ బాబుని మిమ్మల్ని ప్రజలు చిత్కరించారు. ఆ సంగతిని పక్క పెట్టి కార్యకర్తలు జారిపోతుంటే వారిని కాపాడకోవడం కోసం పనిచేసే ప్రజల్లో ఉండే శిరీషమ్మ దిగజారుడు ఆరోపణ చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదు ప్రజలు మిమ్మల్ని కనీస ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదు అది గుర్తుంచుకొని నియోజకవర్గంలో రాజకీయాలు చేయడం నేర్చుకోండి ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వానికి ఉందని తెలియజేసారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు ఇల్లా చిన్న రెడ్డి, మండల కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరావు, నాయకులు సయ్యద్ ఆసిఫ్, ఓబిలేనేని నర్సింహారావు, గద్దం సురేష్ చౌదరి, శీలం తమ్మయ్య, ముత్యాల శ్రీరామ్మూర్తి, పొదిలి రామారావు, కారం సత్యవతి, సోడి రాములమ్మ, బొగ్గా నాగ లక్ష్మి, కారం అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
జులై 06,
ఆదివారం 2025


# యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి

# శిఖర్ ధావన్ స్ట్రాంగ్ వార్నింగ్

**ఇటీవలి కాలంలో క్రికెట్ ప్రపంచంలో 14ఏళ్ల కుర్రాడు సెన్సేషన్ గా మారిన సంగతి తెలిసిందే.ఆడిన ప్రతి మ్యాచులోనూ తనదైన శైలిలో విజృంభిస్తూ టీం ఇండియాకు ఆశాకిరణంగా మారిపోయాడు.. ఇప్పటికే అర్థం అయ్యే ఉంటుంది అతడే వైభవ్ సూర్యవంశీ. బీహార్‌కు చెందిన వైభవ్ అద్భుతమైన ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న ఇండియా అండర్-19 జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న వైభవ్, సిరీస్ చివరి మ్యాచ్‌లో కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి వార్తల్లో నిలిచాడు.**



ఐపీఎల్ 2025లో అతని అద్భుతమైన ప్రదర్శన ఇప్పటికే తనకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు ఈ యువ సంచలనంపై భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ దృష్టి పడింది. ధావన్ అతన్ని ప్రశంసించడమే కాకుండా, ఒక స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. తాజాగా ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శిఖర్ ధావన్, వైభవ్ సూర్యవంశీని పొగుడుతూనే తనకు ఓ హెచ్చరిక కూడా చేశాడు.

“అతడు 14 ఏళ్ల వయసులో ఐపీఎల్ ఆడడం నిజంగా అద్భుతం. అంత చిన్న వయసులో టాప్ బౌలర్లను ఎదుర్కోవడం, ప్రపంచ క్రికెట్‌లోని పెద్ద పేర్ల ముందు ధైర్యంగా నిలబడడం ఆశ్చర్యంగా ఉంది. ఆ భారీ షాట్లు కొట్టేటప్పుడు తన కాన్ఫిడెన్స్ అద్భుతం. ఐపీఎల్ పుణ్యమా అని ఇప్పుడు మన పిల్లలు ఐదేళ్ల చిన్న వయసు నుంచే ఒక అగ్రశ్రేణి జట్టులోకి చేరాలని కలలు కంటున్నారు. వైభవ్ ఆ కలను నిజం చేసుకున్నాడు సాధించాడు కూడా. ఇది అతనికి, అతని కుటుంబానికి ఒక పెద్ద విజయం. 14 ఏళ్ల కుర్రాడు ఇంత పెద్ద లీగ్‌లో ఆధిపత్యం చెలాయించడం మామూలు విషయం కాదు” అని ధావన్ అన్నారు.

అలాగే ఐపీఎల్ 2025లో రాహుల్ ద్రావిడ్ , విక్రమ్ రాథోర్ వంటి గురువులు ఉండడం వైభవ్ అదృష్టమన్నారు. వారు ఆ వైభవ్ ను లైమ్‌లైట్ మధ్యలో కూడా నిలకడగా ఉంచడంలో సాయపడ్డారని తెలిపారు. కాకపోతే తన ముందున్న రియల్ ఛాలెంజ్ ఏంటంటే.. తను వచ్చిన పేరు ప్రఖ్యాతలను, డబ్బును ఎలా మెయింటైన్ చేస్తాడు అనేది. అతనికి లభించిన అదృష్టాలలో ఒకటి %-% రాహుల్, విక్రమ్ పాజీ (రాజస్థాన్ రాయల్స్ కోచ్‌లు) వంటి గొప్ప వ్యక్తుల చేతుల్లో ఉండడం. వారు అద్భుతమైన క్రికెటర్లు మాత్రమే కాదు, మంచి మనిషిని తీర్చిదిద్దడంపై కూడా దృష్టి పెడతారు. మంచి క్రికెటర్ మాత్రమే కాకుండా మంచి మనిషిగా ఉండటం ఈ రోజుల్లో చాలా ముఖ్యమని శిఖర్ ధావన్ అన్నాడు.

# మెంటలోడు మొదలెట్టాడు..!

## బజ్‌బాల్ బెండు తీస్తున్న రిషభ్ పంత్.. వచ్చీ రావడంతోనే..!

**ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండవ టెస్టులో రిషభ్ పంత్ అద్భుతమైన ఆటతీరుతో భారత జట్టుకు లీడ్ పెంచాడు. 18 బంతుల్లో 30 పరుగులు చేసిన పంత్, ఫోర్లు, సిక్సులతో ఇంగ్లాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇంగ్లాండ్ ఆక్రమణాత్మక బౌలింగ్ వ్యూహానికి పంత్ బదులుగా దూకుడు బ్యాటింగ్‌తో సమాధానం ఇచ్చాడు.**



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా డైనమైట్ రిషభ్ పంత్ తన కొట్టుడు మొదలెట్టాడు. కేఎల్ రాహుల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత అవుట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన పంత్ తన సహజ శైలి బ్యాటింగ్‌తో ఇంగ్లాండ్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. ఇప్పటికే టీమిండియా 300 పైచిలుకు లీడ్ ఉంది. దాన్ని వేగంగా మరింత పెంచి.. ఇంగ్లాండ్ ముందు భారీ టార్గెట్ పెట్టి.. వారిని వీలైనంత త్వరగా రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు ఆహ్వానిస్తే.. ఆలౌట్ చేసి బ్యాచ్ గెలిచేందుకు టీమిండియా బౌలర్ల వద్ద తగిన సమయం ఉంటుందని భావించిన పంత్ హిట్టింగ్‌కు దిగాడు. గతంలో కూడా పలు సార్లు ఇలానే వేగంగా ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు కూడా. ఇక బజ్ బాల్ క్రికెట్ అంటూ ఇంగ్లాండ్ అగ్రెసివ్ స్ట్రాటజీతో ఆడుతుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు అదే బజ్ బాల్‌కు పంత్ బ్యాట్ పరేంటో చూపిస్తున్నాడు. గతంలో ఓ సారి టీమిండియా మాజీ టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మను బజ్ బాల్ క్రికెట్ గురించి అడిగినప్పుడు.. రోహిత్ బదులిస్తూ బహుషా వాళ్లు మా పంత్ ఆట చూసి ఉండరు అని సెటైరికల్‌గా సమాధానం ఇచ్చాడు. ఇప్పుడు పంత్ అదే చేసి చూపిస్తున్నాడు. క్రీజ్‌లోకి వచ్చీ రావడంతోనే ఫోర్లు, సిక్సులతో విరుచుకుపడ్డాడు. 18 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సులతో 30 పరుగులు చేసి.. అదే అగ్రెసివ్ ఇంటెంట్‌తో ముందుకు వెళ్తున్నాడు.

# ఆ ప్లేయర్ సీనియర్ అని మాపై పెత్తనం చెలాయించేవాడు..!



ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్ టూర్‌తో బిజీగా ఉంది. బర్మింగ్‌హామ్‌లో రెండో టెస్టు ఆడుతోంది. ఆ మ్యాచ్ సంగతి పక్కనపెడితే.. ఈ టూర్ కంటే ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రిషభ్ పంత్, యుజ్వేంద్ర చాహల్, అభిషేక్ శర్మ ఒక షోలో పాల్గొన్నారు. ది గ్రేట్ ఇండియన్ కపిల్ షోలో ఈ ముగ్గురు టీమిండియా ఆటగాళ్లు, కోచ్ గంభీర్ పాల్గొని సరదాగా కొన్ని విషయాలు పంచుకున్నారు. ఆ షోకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. అందులో రిషభ్ పంత్ సరదాగా చెప్పిన కొన్ని సమాధానాలు వైరల్‌గా మారాయి. ఇండియన్ క్రికెట్ టీమ్‌లో జఠాని (తోటి కోడలు) ఎవరు? ఒక సీనియర్ అనే కారణంతో ఆమెలా ఇంట్లో అందరిపై పెత్తన ఎవరు చెలాయిస్తారని హోస్ట్ అడగ్గా.. అందుకు రిషభ్ పంత్ మరేమి ఆలోచించకుండా రోహిత్ భాయ్ అని సమాధానం ఇచ్చేశాడు. జట్టులో అందరిపై ఇంట్లో పెద్ద కోడలిలా రోహిత్ శర్మ అందరిపై పెత్తనం చెలాయిస్తాడంటూ పంత్ సరదాగా పేర్కొన్నాడు. ఆ వెంటనే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అతను రిటైర్ అయిపోయాడని అతని పేరు చెబుతున్నాడు అంటూ నవ్వాడు. ప్రస్తుతం ఈ కామెంట్స్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. టీమిండియాలోని ఆటగాళ్లంతా సరదా సరదాగా ఉంటారనే విషయం తెలిసిందే. గతంలో రోహిత్ శర్మ కూడా ఇదే షోలో పాల్గొని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఆటగాళ్ల మధ్య ఉండే బాండింగ్‌తోనే వాళ్లంతా ఇంత ఓపెన్‌గా తమ తోటి ఆటగాళ్ల పేర్లు చెబుతున్నారని క్రికెట్ అభిమానులు అంటున్నారు. నిజానికి రోహిత్ శర్మ కాస్త కోపిష్టి మనిషే అయినా.. అందరితో చాలా కలుపుగోలుగా ఉంటాడు. కెప్టెన్‌గా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటాడో.. ఆఫ్ ది ఫీల్డ్ ఆటగాళ్లతో కలిసి అంతే అల్లరి చేస్తాడు. అతని కెప్టెన్సీలోనే టీమిండియా 2024లో టీ20 వరల్డ్ కప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. ఆటగాళ్లతో ఒక కెప్టెన్‌గా ఆ ర్యాపో మెయిటేన్ చేయకుంటే ఒక టీమ్‌గా ఇలాంటి విజయాలు సాధించడం కష్టం. వీటి కంటే ముందు.. రోహిత్ కెప్టెన్సీలోనే టీమిండియా 2023లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్ కూడా ఆడింది. ఒక ఆటగాడిగా టీమిండియాకు ఎంతో చేసిన రోహిత్, కెప్టెన్‌గా కూడా తన మార్క్ చూపించాడు. ఇటీవలె టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతేడాది టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ కూడా కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

# ఎప్పుడూ అలాగే ఉంటాడు అతడో గుర్రం..

## ఏంటి సిరాజ్ బ్రో అంత మాట అనేశావ్



**మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్‌ను ‘గుర్రం’ అని ప్రశంసించాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాశ్‌దీప్ 4 వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను 407 పరుగులకు ఆలౌట్ చేశారు. దీంతో భారత్ 180 పరుగుల ఆధిక్యం సాధించింది.**

ఇంగ్లండ్ తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజు భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో అదరగొట్టాడు. భారత జట్టుకు కొత్త బాల్ లభించగానే దూకుడు పెంచి ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌ను 407 పరుగులకు పరిమితం చేశాడు. దీంతో టీమ్ ఇండియాకు 180 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఇప్పుడు భారత్ విజయం వైపు దూసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. ఇంగ్లండ్ గడ్డపై ఆరు వికెట్లు తీసిన తర్వాత సిరాజ్ ఆ బాల్‌ను తన దగ్గర ఉంచుకొని టీమ్ ఇండియాలోని ఒక ఫాస్ట్ బౌలర్‌ను ‘గుర్రం’గా సంబోధించాడు. ఇంతకీ అతను ఎవరిని, ఎందుకు అలా అన్నాడో చూద్దాం.

ఇంగ్లండ్ తో జరిగిన మ్యాచ్‌లో సిరాజ్ 19.3 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ తో పాటు ఇంగ్లండ్‌లో తన కెరీర్‌లో మొదటి మ్యాచ్ ఆడుతున్న ఆకాశ్‌దీప్ నాలుగు వికెట్లు తీశాడు. బీసీసీఐ విడుదల చేసిన ఒక వీడియోలో సిరాజ్ ఆకాశ్‌దీప్ గురించి మాట్లాడుతూ.. అతను గుర్రం లాంటి వాడు. ఎప్పుడు అవకాశం కోసం రెడీగా ఉంటాడు. అవకాశం దొరికినప్పుడల్లా అద్భుతంగా రాణిస్తాడు. అతనితో కలిసి బౌలింగ్ చేయడం చాలా ఫన్నీగా ఉంటుంది. అతనిలో ఎంత ఆకలి ఉందో ఈ మ్యాచులో చూపించాడు.” అని ప్రశంసించాడు.

దీనిపై ఆకాశ్‌దీప్ కూడా స్పందించాడు.. “సిరాజ్ భాయ్ చాలా బాగా బౌలింగ్ చేస్తున్నాడు. మొదట్లో అతను రన్స్ ఎక్కువగా ఇవ్వలేదు. దానివల్ల బ్యాట్స్‌మెన్‌పై ఒత్తిడి పెరిగింది. ఆ ప్రయోజనమే నాకు లభించింది. అందుకే మొదట్లోనే రెండు వికెట్లు తీయగలిగాను.” అంటూ చెప్పుకొచ్చాడు.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టీమ్ ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్(269 పరుగులు) అద్భుతమైన బ్యాటింగ్‌తో 587 పరుగుల భారీ స్కోర్‌ను సాధించింది. దీనికి సమాధానంగా.. ఇంగ్లండ్ జట్టు ఒక దశలో 84 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కానీ ఆ తర్వాత జేమీ స్మిత్(184 నాటౌట్), హ్యారీ బ్రూక్(158 పరుగులు) సెంచరీలు సాధించి, ఇంగ్లండ్ స్కోర్‌ను భారత్ స్కోర్‌కు చాలా దగ్గరగా తీసుకువచ్చారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 244 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఇప్పుడు టీమ్ ఇండియా భారీ టార్గెట్‌ను ఇచ్చి, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌ను వీలైనంత త్వరగా ముగించాలని చూస్తోంది.

# నాలుగో రోజు భారీ స్కోర్ లక్ష్యంగా బరిలోకి టీంఇండియా..

## ఆశలన్నీ కేఎల్ రాహుల్ మీదే

**భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో ఉత్కంఠగా సాగుతోంది. ఇప్పటికే మూడు రోజుల ఆట ముగిసింది. మొదటి రెండురోజులు భారత జట్టు ఆధిపత్యం చెలాయించినా.. మూడో రోజు మాత్రం ఇంగ్లాండ్ బ్యాట్స్?మెన్ భారత బౌలర్లకు చెమటలు పట్టించారు. ముఖ్యంగా హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్లు అద్భుతమైన సెంచరీలు సాధించారు.భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేయగా, ఇంగ్లండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో మొత్తం 407 పరుగులు చేసింది. దీంతో టీమ్ ఇండియాకు 180 పరుగుల ఆధిక్యం లభించింది.**



మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ప్రస్తుతం టీం ఇండియా మొత్తం 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. దీంతో ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మూడో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా ఇంగ్లండ్‌కు ఎంత టార్గెట్ ఇస్తుందనే దాని మీద అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఈ టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో, ఇంగ్లండ్ జట్టు నాలుగో ఇన్నింగ్స్‌లో 371 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా చేధించింది. ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక రన్ ఛేజ్‌ల రికార్డును పరిశీలిస్తే అది 378 పరుగులుగా ఉంది. 2022లో భారత్ తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ రికార్డును నెలకొల్పింది. ఆ మ్యాచ్‌లో కేవలం మూడు వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ విజయం సాధించింది. ఇలాంటి పరిస్థితుల్లో.. భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కూడా భారీ స్కోర్ చేయాలి. అంటే ప్రత్యర్థి జట్టు అయిన ఇంగ్లండ్‌కు కనీసం 400 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడం చాలా ముఖ్యం.

ఎడ్జ్‌బాస్టన్‌లో ఇదివరకు జరిగిన అతిపెద్ద సక్సెస్‌ఫుల్ రన్ ఛేజ్‌లను ఓ సారి పరిశీలిస్తే.. 2022లో ఇంగ్లండ్ 378 పరుగులను భారత జట్టుతో ఆడినప్పుడు చేధించింది. దీని తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచులో 282 పరుగుల లక్ష్యాన్ని 2023లో ఛేజ్ చేసింది. 1999లో న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో మూడో హయ్యస్ట్ 211లను ఛేదించింది.

### అందరి దృష్టి కేఎల్ రాహుల్‌పైనే

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌లో నాలుగో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా ఇంగ్లండ్‌కు 400 లేదా అంతకంటే ఎక్కువ టార్గెట్ ఇవ్వాలంటే కేఎల్ రాహుల్ ప్రదర్శన చాలా కీలకం కానుంది. మొదటి ఇన్నింగ్స్‌లో రాహుల్ బ్యాట్ నుంచి ఆశించిన పరుగులు రాలేదు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి అతను 28 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. దీంతో టీం ఇండియా అత్యధిక స్కోర్ చేయాలంటే నాలుగో రోజు కచ్చితంగా గట్టిగానే ఆడాలి. తను ఒక పెద్ద ఇన్నింగ్స్ ఆడితేనే భారత్ భారీ టార్గెట్‌ను ఇంగ్లండ్ ముందు ఉంచగలదు.

తెలుగురాష్ట్రం దినపత్రిక



# చీరకట్టులో మెరిసిన 'లిల్లీ'!

టిల్లు స్క్వేర్ లో 'లిల్లీ'గా అభిమానులను ఆకట్టుకున్న అనుపమ పరమేశ్వరన్, తాజాగా పింక్ చీర లుక్‌తో మరోసారి హార్ట్‌బీట్స్ పెంచింది. చీరపై ఉన్న సున్నితమైన పూల ప్రింట్లు, సాఫ్ట్ టోన్‌లు కలిపి మాయాజాలాన్ని సృష్టిస్తాయి. తక్కువ అక్సెసరీస్, మిన్నిమల్ మేకప్, పఫ్ స్లీవ్ బ్లౌజ్ తో ఉన్న ఈ లుక్‌కు, క్లాస్‌తో పాటు ఓ రిట్రో టచ్ కూడా కనిపిస్తోంది. స్టైల్‌ని సింపుల్‌గా చూపించడంలో అనుపమకు ప్రత్యేకత ఉంది అనే మాటకు ఇది మరో చక్కటి ఉదాహరణ. ఈ లుక్ చూసిన నెటిజన్లు ఫిదా అయిపోతూ.. "ఇది అనుపమ బెస్ట్ లుక్!" అని కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.



## వెంకీ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన ఇస్మార్ట్ బ్యూటీ?

ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం మూవీతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకటేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్ ను కాపాడుకోవాలని ఏ కథ పడితే అది కాకుండా మంచి స్క్రిప్ట్ తో సినిమా చేయాలని చూస్తున్నారు విక్టరీ వెంకటేష్. వెంకీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.ఈ నేపథ్యంలో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నట్టు ఇప్పటికే వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. వీరి కాంబినేషన్ లో రానున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన వర్క్స్ వేగంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ సినిమాకు కథను లాక్ చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి చేశారని అంటున్నారు.ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో వెంకీ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేయగా ఆ రెండు సినిమాలూ మంచి హిట్లుగా నిలిచాయి. కానీ త్రివిక్రమ్ డైరెక్టర్ గా మారాక మాత్రం వీరిద్దరూ కలిసి పని చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరిద్దరి కాంబోలో సినిమా రానుండటంతో ఈ కాంబినేషన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి.అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ ఫిల్మ్ న్యూస్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. వెంకీ- త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటించనుండగా, అందులో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఎప్పుడొచ్చినా ఆడియన్స్ అంచనాలకు తగ్గట్టే ఉంటుందని భావిస్తున్నారు. కాగా నిధి అగర్వాల్ ప్రస్తుతం హరి హర వీరమల్లు, ది రాజా సాబ్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

## 1000 కోట్ల క్లబ్ కి చివరి అవకాశం ఇదేనా?



కోలీవుడ్ ఇంతవరకూ 1000 కోట్ల క్లబ్లో చేరలేదు. ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆ సక్సస్ అందని ద్రాక్షగానే మారింది. ఇప్పటి వరకూ భారీ బడ్జెట్ సినిమాలెన్నో రిలీజ్ అయ్యాయి. కానీ ఏవీ 1000 కోట్లకు దరిదాపుల్లోకి రాలేదు. 500-800 కోట్ల మధ్య వసూళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పక్కనే ఉన్న టాలీ వుడ్...శాండిల్ వుడ్ మాత్రం 1000 కోట్లను ఈజీగా కొల్లగొడుతుంటే? మనకెందుకు సాధ్యం కాలేదని కోలీవుడ్ ఎన్నో సీరియస్ ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఆ సక్సెస్ మాత్రం దక్కలేదు.ఈ నేపథ్యంలో కోలీవుడ్ ఈ మార్కెట్ విషయంలో మరింత క్లిష్ట పరిస్థితుల్లో పడే అవకాశం కనిపిస్తుంది. కోలీవుడ్ ఆప్షన్ లో రజనీకాంత్ ఒక్కరే కనిపిస్తున్నారు. అదీ %-%కూలీ%-% సినిమాతోనే. 1000 కోట్ల వసూళ్లు అన్నది సాధ్యం కావాలి. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా పెద్ద ఎత్తున జరిగింది. ఒక్క తెలుగు మార్కెట్ నుంచే 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టాలి.టార్గెట్ అలా ఫిక్స్ చేసుకునే బరిలోకి దిగుతుంది. ఈసినిమాతో గనుక 1000 కోట్లు సాధించకపోతే కోలీవుడ్ కి ఆ మాట అన్నది మళ్లీ వినిపించే అవకాశం కూడా లేదు. ఎందుకంటే వరల్డ్ వైడ్ మార్కెట్ ఉన్నది రజనీ కాంత్ ఒక్కరికే. %-%జైలర్%-% సక్సెస్ తో మంచి ఫాంలో ఉన్నారు. ఈసినిమా 700 కోట్ల వసూళ్లను రాబట్టింది. కాబట్టి కూలీ కి 1000 కోట్ల ఛాన్స్ ఉంది. ఆ తర్వాత రజనీ ఏ డైరెక్టర్ తో సినిమా చేసినా ఈ రేంజ్ లో బజ్ రాదు. అలాగే దళపతి విజయ్ కు ఛాన్స్ ఉంది. కానీ ఆయన %-%జన నాగయన్%-% రిలీజ్ అయిన వెంటనే రాజకీయాల్లోకి వెళ్లిపోతాడు.మళ్లీ సినిమాలు ఎప్పుడు చేస్తాడో? అసలు చేస్తాడో ? చేయడో కూడా తెలియదు. తల అజిత్ కు అవకాశం ఉంది. కానీ ఆయనకు సినిమాలంటే అంత ఆసక్తి లేదు. విశ్వ నటుడు కమల్ హాసన్ ఉన్నా? ఆయన మార్కెట్ డౌన్ ఫాల్ లో ఉంది. ఇప్పట్లో పుంజుకోవడం కష్టమే. సూర్య, కార్తీ, ధనుష్, విజయ్ సేతుపతి లాంటి స్టార్స్ ఉన్నా? ఇప్పట్లో వాళ్లకు 1000 కోట్ల వసూళ్లు సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో %-%కూలీ%-% తోనే కోలీవుడ్ తాడో? పేడో తేల్చుకోవాలి.

## మరోసారి నోరు జారిన రష్మిక.. కన్నడిగులు ఫైర్



కిర్రిక్ పార్టీ సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కన్నడ భామ రష్మిక మందన్నా ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతున్నారు. వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక టాలీవుడ్ లో ఎంత క్రేజీ స్టార్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం రష్మిక భాషతో సంబంధం లేకుండా వరుస పెట్టి సినిమాలను చేస్తూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తున్నారు.పుష్ప, యానిమల్, ఛావా సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్‌లు అందుకున్న రష్మిక రీసెంట్ గా ధనుష్ తో కలిసి చేసిన కుబేర సినిమా సూపర్ హిట్ టాక్ తో సక్సెస్‌ఫుల్ గా రన్ అవుతుంది. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక గత కొన్నాళ్లుగా సొంత భాష అయిన కన్నడ ఇండస్ట్రీ నుంచి పలు విమర్శలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.తన కామెంట్స్ తో కన్నడిగుల ఆగ్రహానికి గురవుతున్న రష్మిక ఇప్పుడు మరోసారి విమర్శలు ఎదుర్కొంటున్నారు. రీసెంట్ గా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొడవ కమ్యూనిటీ నుంచి ఇండస్ట్రీకి వచ్చిన ఏకైక వ్యక్తిని తానే అని చెప్పుకొచ్చారు. దీంతో రష్మిక వ్యాఖ్యలపై కన్నడిగులు ఫైర్ అవుతున్నారు. వారి కోపానికి అర్థం లేకపోలేదు. ఎందుకంటే కొడవ కమ్యూనిటీ నుంచి ఇప్పటికే ఎంతోమంది ఇండస్ట్రీలోకి వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.రష్మిక ఆ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమ కొడవ కమ్యూనిటీ నుంచి ఎవరూ ఇండస్ట్రీలోకి రాలేదని, తాను ఆడిషన్స్ చేస్తున్న విషయం కూడా తన ఫ్యామిలీకి చెప్పలేదని, సినిమాల్లోకి వెళ్తానని తాను ఇంట్లో ముందే చెప్పలేదని రష్మిక తెలిపారు. కాగా రష్మిక చేసిన కామెంట్స్ పై ఇప్పుడు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎంతో ఫేమస్ అయిన ప్రేమ కూడా కొడవ కమ్యూనిటీకి చెందిన వ్యక్తే. ప్రేమ, రష్మిక కంటే చాలా ముందే ఇండస్ట్రీలోకి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రేమ కాకుండా నిధి సుబ్బయ్య, కృషి థపండ, హర్షిక పూనచ్చ, డైసీ బోపన్న, శ్వేత చంగప్ప లాంటి ఎంతో మంది కూడా కొడవ కమ్యూనిటీ నుంచి వచ్చిన వారే.

## ప్రేమలు కాంబో రిపీట్.. ప్రొడ్యూసర్ గా షెకావత్.. క్రేజీ మూవీ ఫిక్స్!



మాలీవుడ్ మూవీ ప్రేమలు ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. తెలుగులో కూడా రిలీజ్ అయ్యి సూపర్ హిట్ గా నిలిచింది. భారీ వసూళ్లను కూడా రాబట్టింది. ఓటీటీలోనూ దూసుకుపోయింది. గిరీష్ ఏడీ డైరెక్ట్ చేసిన ఆ రొమాంటిక్ కామెడీ డ్రామాలో యంగ్ బ్యూటీ మమితా బైజు ఫిమేల్ రీల్ రోల్ లో యాక్ట్ చేసి మెప్పించింది.ఇప్పుడు మరోసారి గిరీష్ ఏడీ, మమితా బైజు చేతులు కలిపారు. కలిసి మళ్లీ వర్క్ చేయనున్నారు. ఆ సినిమాలో బెంగళూరు డేస్ ఫేమ్ నటుడు నివిన్ పౌలీ లీడ్ రోల్ పోషించనున్నారు. మాలీవుడ్ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ నిర్మించనున్నారు. బెత్లెహెం కుడుంబ యూనిట్ టైటిల్ తో రొమాంటిక్ కామెడీ జోనర్ లో ఆ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.ఫహాద్ ఫాజిల్ పార్ట్‌నర్ గా ఉన్న భావన స్టూడియోస్ ఈ మేరకు సోషల్ మీడియాలో వెల్లడించింది. తమ బ్యానర్ పై ఆరో సినిమాగా అనౌన్స్ చేసింది. నివిన్ పౌలీ, మమిత బైజు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ కథ బెత్లెహెం కుడుంబ యూనిట్ ప్రొడక్షన్ నంబర్ 6 కోసం భావన స్టూడియోస్ గిరీష్ తో జతకడుతున్నట్లు పంచుకోవడానికి చాలా ఉత్సాహంగా ఉందని తెలిపింది. 2025 సెప్టెంబర్ లో సినిమా నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పింది.సినిమాకు సంబంధించిన ప్రధాన తారాగణం, నిర్మాతలు, సిబ్బంది పేర్లను ప్రస్తావిస్తూ మేకర్స్ ప్రకటించారు. పోస్ట్ ద్వారా బెత్లెహెం కుడుంబ యూనిట్ ను మల్టీ టాలెంటెడ్ ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతన్, శ్యామ్ పుష్కరన్ సంయుక్తంగా నిర్మిస్తారని తెలిపారు. గిరీష్ ఏడీ, కిరణ్ జోసీ రచయితలుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.సినిమాకు విష్ణు విజయ్ సంగీతాన్ని సమకూర్చుతుండగా, సినిమాటోగ్రఫీ బాధ్యతలు అజ్మల్ సాబు నిర్వర్తిస్తారని చెప్పారు. ఆకాష్ జోసెఫ్ వర్గీస్ ఎడిటర్ గా వర్క్ చేస్తారని తెలిపారు. అయితే ఇప్పటికే నివిన్, మమితకు మంచి క్రేజ్ ఉంది. దీంతో వారిద్దరినీ ప్రేమ కథలో చూడటానికి అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఉన్నారని చెప్పాలి. ప్రేమలు, సూపర్ శరణ్య తర్వాత దర్శకుడు గిరీష్ ఏడీతో నటి మమిత కలిసి వర్క్ చేస్తున్న మూడో చిత్రం బెత్లెహెం కుడుంబ యూనిట్ కావడం విశేషం.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339